క్లుప్తంగా

నియామకం



ధర్మసాగర్: మండల కేంద్రానికి చెందిన రావుల వెంకట్‌రెడ్డిని బీఆర్‌ఎస్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమించినట్లు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రకటించారు. ఈసందర్భంగా శుక్రవారం రావుల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తాను నిత్యం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనను నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమించిన ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యవర్గం ఎన్నిక



కమలాపూర్: మండలంలోని పంగిడిపల్లిలో పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుల భద్రయ్య, కార్యదర్శిగా దేవసాని రాజయ్య, ఉపాధ్యక్షుడిగా చేరాల రాజమౌళి, సహాయ ఉపాధ్యక్షుడిగా దేవసాని మల్లయ్య, కులపెద్ద మనిషిగా నాగుల శివయ్య, సహాయ కుల పెద్దమనిషిగా దేవసాని సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా నాగుల మొండయ్య, నాగుల సాంబమూర్తి, గుల్లెపల్లి సుమిత్ర, దేవసాని సాయిలు, వేముల అజయ్, వేముల తిరుపతి, నాగుల శ్రీనివాస్, కొక్కుల రాజయ్య, దేవసాని రమేష్, నాగుల వసంత, దేవసాని లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.

దామెరలో..



దామెర: మండలంలోని ఊరుగొండ కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి శుక్రవారం తెలిపారు. అధ్యక్షుడిగా పాలెపాక భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా అయితె కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా వేల్పుల మధూకర్, దోయిపడి శ్రీనివాస్, కార్యదర్శిగా పొదాల మధూకర్, ప్రచార కార్యదర్శిగా అక్కెల శివాజీ, కోశాధికారిగా ముప్పు కుమారస్వామి యూత్ వింగ్ అధ్యక్షుడిగా జన్ను కిరణ్, మైనారిటీ సెల్ మహ్మద్ యాకుబ్, ఎస్టీ సెల్ మేకల రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ పాలెపాక శ్రీనివాస్, బీరం రజినీకర్ రెడ్డి, జన్నున రాంచందర్, గొల్లెపల్లి రవి, కందికొండ సంపత్, ఓరుగంటి మహిపాల్ రెడ్డి, నల్ల సుధాకర్, తిక్క రజిత వారిని అభినందించారు.

నిర్లక్ష్యం చేయొద్దు

ఆత్మకూరు: పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అంగన్‌వాడీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సరుకులు పాడైన వాటిని ఉపయోగించవద్దన్నారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి వెంట కార్యదర్శి యాదగిరి ఉన్నారు.

పరామర్శ

ఆత్మకూరు: మండలంలోని పెద్దాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొంపెల్లి నర్సింహస్వామి కుటుంబాన్ని శుక్రవారం సర్పంచ్ సావురే కమల పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, మోతె ప్రభాకర్, అశోక్, రాజు, వెంకటేష్, బాబు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ధర్మసాగర్: మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడి వాట్సాప్‌కు గుర్తు తెలియని వ్యక్తి ఈ నెల 8న ఆన్‌లైన్ జాబ్ ఇస్తామని మెసేజ్ పంపించాడు. మెసేజ్‌లోని లింక్‌ని సదరు యువకుడు ఓపెన్ చేయగా రిజిస్ట్రేషన్ ఫీజు నిమిత్తం రూ. 1000 కట్టాలని చెప్పడంతో ఆ మొత్తాన్ని చెల్లించాడు. తిరిగి బాధితుడిని నమ్మించడానికి అతడు రూ. 1300 పంపించాడు. తరువాత బాధితుడి దగ్గరి నుంచి గుర్తు తెలియని వ్యక్తి పలు దఫాలుగా రూ. 1,11,000 తీసుకున్నాడు. అయినా రోజులు గడిచిన స్పందించకపోవడంతో మోసపోయానని గ్రహించి బాధిత యువకుడు 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీకి కాల్ చేయడంతో శుక్రవారం ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నిత్యావసరాల పంపిణీ

మడికొండ: సంక్రాంతి పండుగ సందర్భంగా ఒంటరి అనాథ మహిళ బత్తిని సక్కుబాయికి 25కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను మడికొండ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను స్థానికులు అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లలో దళారులకు చెక్

- ధాన్యాన్ని పెద్దమొత్తంలో కొనుగోలు చేసిన ఐకేపీ, విశాల సహకార సంఘం
- మండలంలో తొమ్మిది సెంటర్ల ఏర్పాటు
- రైతులకు దక్కిన మద్దతు ధర
- రూ 1.98 కోట్ల చెల్లింపులు పూర్తి



ఐకేపీ సెంటర్‌లో జరిగిన ధాన్యం కొనుగోళ్లు (ఫైల్)



లారీలో లోడ్ చేస్తున్న ధాన్యం బస్తాలు (ఫైల్)

ఎల్కతుర్తి: వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలులో ఈసారి దళారుల ఆటలు సాగలేదు. ఐకేపీ సెంటర్లు, విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్రాలు భారీస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేశాయి. మండల వ్యవసాయశాఖ అధికారుల అంచనా ప్రకారం దాదాపుగా 96,327 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు గాను సుమారు రూ.1.98 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేశారు. వానాకాలంలో కొన్ని ప్రైవేట్ కంపెనీలు రైతులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం సాగు చేసిన మొత్తాన్ని కొనుగోలు చేశారు. అయితే పోయిన ఏడాది యాసంగిలో రైతులు అలా ఒప్పంద ప్రక్రియలో తీవ్రంగా ఇబ్బందిపడడంతో వానాకాలంలో చాలామంది రైతులు వాటికి విముఖత చూపినట్లు తెలుస్తోంది. కొనుగోలు కేంద్రాలో మద్దతు ధర లభిస్తుండడంతో కల్లాల వద్ద దళారుల జాడ ఈసారి కనిపించలేదు. ప్రస్తుత యాసంగిలో సైతం మండలవ్యాప్తంగా దాదాపు 24 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుండగా, ఇందులో 18 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈసీజన్ లక్షాపాతిక వేల క్వింటాళ్ల వరకూ ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

మండలం వ్యాప్తంగా ఎనిమిది వేల హెక్టార్లలో సాగుభూములు ఉన్నాయి. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో ఏడు వేల హెక్టార్లలో వరిసాగు నమోదైంది. పంటను కొనుగోలు చేయడానికి మండలంలో మొత్తం తొమ్మిది వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను నవంబర్‌లో అధికారులు ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో 31,017 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఎల్కతుర్తి సెంటర్‌లో 10,600 క్వింటాళ్లు, సూరారంలో 9,700, దండేపల్లి సెంటర్‌లో 10,714, క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొత్తం 65,310 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు బ్యాంక్ సీఈఓ వెల్లడించారు. ఇందులో కేశవాపూర్ సెంటర్‌లో 9,378 క్వింటాళ్లు, తిమ్మాపూర్‌లో 4,857 క్వింటాళ్లు, బావుపేటలో 11,647 క్వింటాళ్లు, దామెరలో 19,891 క్వింటాళ్లు, చింతలపల్లిలో 7,328 క్వింటాళ్లు, కోతులనడుమలో సెంటర్‌లో 12,209 క్వింటాళ్ల కొనుగోలు జరిపినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం ఏగ్రేడ్ రకానికి రూ. 2060, కామన్ రకానికి 2040 మద్దతు ధర చెల్లించింది. వ్యవసాయ అధికారుల సూచన మేరకు 17శాతం మాత్రమే తేమ ఉండేట్లు రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి మద్దతు ధర పొందారు.

మద్దతు ధర చెల్లించాం



ధాన్యం కొనుగోలులో ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర చెల్లించరని రైతులు ఈసీజన్‌లో పెద్దమొత్తంలో కొనుగోలు కేంద్రాలకి పండిన పంటను తీసుకొచ్చారు. దీనికితోడు అమ్మిన వారంలోగా డబ్బులు నేరుగా రైతు అకౌంట్‌లో జమ చేస్తుండడంతో మాపై భరోసా ఏర్పడింది. అందుకు తగ్గట్లే పక్కా ప్రణాళికతో వ్యవహరించి కొనుగోళ్లు పూర్తి చేశాం.

- రవీందర్, ఐకేపీ ఏపీఎం, ఎల్కతుర్తి

పంటల నమోదును వేగవంతం చేయాలి



పంటల నమోదును పరిశీలిస్తున్న దామోదర్‌రెడ్డి

ఐనవోలు: పంటల నమోదును వేగవంతం చేయాలని ఏడీఏ దామోదర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ఐనవోలు, కక్కిరాలపల్లి, గర్మిళ్లపెల్లి, నందనం, పున్నేలు, వెంకటాపూర్ గ్రామాల్లో ఏడీఏ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివిధ పంటల్లో వచ్చే వ్యాధులను వాటి నివారణ చర్యలను రైతులకు వివరించారు. యాసంగి మొక్కజొన్నలో ఆశించే మొగిపురుగును నివారించే పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఏఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హన్మకొండ అర్బన్: తెలంగాణ రెడ్డి బిడ్డ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోస్టల్ కాలనీలోని రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు జైపాల్‌రెడ్డి, తెలంగాణ రెడ్డి బిడ్డ రాష్ట్ర ప్రతినిధి కామిడి సతీష్‌రెడ్డి, సలహాదారుడు రావుల నర్సింహరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోస్టల్ కాలనీ అధ్యక్షుడు నల్ల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ జైహింద్‌రెడ్డి, గణపతిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, సంజీవరెడ్డి, నర్సింహరెడ్డి ఉన్నారు.

'మల్లన్న'ను దర్శించుకున్న ప్రముఖులు



దర్శనానంతరం అద్దంకి దయాకర్ దంపతులు



స్వామివారిని దర్శించుకుంటున్న తీన్మార్ మల్లన్న

ఐనవోలు: శ్రీమల్లికార్జునస్వామిని శుక్రవారం టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ దంపతులు, బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, తీన్మార్ మల్లన్న వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు వీరికి వేదాశ్వీరచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రాలతో సత్కరించారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వీరు విలేకరులతో మాట్లాడారు.

చైర్మన్ లేకపోవడం అధికార పార్టీ వైఫల్యమే– అద్దంకి దయాకర్

లక్షలాదిమంది భక్తులు ఆలయాన్ని దర్శించుకునే నేపథ్యంలో ఆలయానికి చైర్మన్ లేకపోవడం ముమ్మాటికీ అధికార పార్టీ వైఫల్యమేనని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఘాటుగా విమర్శించారు. విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. మల్లన్నను దర్శించుకోవడం దివ్యానుభూతి కలిగించిందన్నారు. కక్ష్యలు పెరుగకుండా రాజకీయ పార్టీలు రాజకీయం చేసుకోవాలన్నారు. భక్తి పేరుతో వైషమ్యాలు పెరుగుతున్నాయి. పరస్పరం మతాలను గౌరవించుకోవడం తెలంగాణ సంప్రదాయం అన్నారు.

రాష్ట్ర ప్రజలకు మల్లన్న ఆశీస్సులు ఉండాలి – తీన్మార్ మల్లన్న

రాష్ట్ర ప్రజలపై ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు క్యూన్యూస్ ప్రతినిధి తీన్మార్ మల్లన్న అన్నారు. కాకతీయుల కాలం నాడు కట్టిన పురాతన ఆలయ సందర్శన ఆనందాన్ని కలిగించిందన్నారు. వందల ఏళ్ల కిందట నిర్మించిన ఆలయం చెక్కుచెదరలేదన్నారు. ఎన్నికల ఏడాది కావడంతో నాయకులు మంది ఎక్కువ ఎక్కడుంటే అక్కడే రాజకీయ నాయకులు ఉంటారని ఛలోక్తులు విసిరారు. స్వామి వారి పేరైన మల్లన్న అని పెట్టుకుని ప్రభుత్వ అరాచకాన్ని ప్రశ్నిస్తున్నా అన్నారు. ఆయా పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కళాశాలల్లో సంక్రాంతి సంబురాలు



కమలాపూర్: ముగ్గులు వేసిన విద్యార్థినులు





పరకాల: భోగిమంటలు, రంగు రంగుల ముగ్గులతో సందడి చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు

కమలాపూర్: కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థినులతో కలిసి మహిళా అధ్యాపకులు అందమైన రంగవల్లులు అలంకరించి ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ డి.సంపత్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని, ఈపండుగను నాలుగు రోజుల పాటు జరుపుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రాజ్‌కుమార్, అధ్యాపకులు పుష్పలత, సాంబశివయ్య, సురేష్‌బాబు, రాందాస్, కుమారస్వామి, శోభాదేవి, యామిని, జితేందర్, శ్రీనివాస్, సంధ్యారాణి, సిబ్బంది పోచక్క, కొండయ్య, శ్రీనివాస్, రాజయ్య, కరుణ, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

పరకాల: పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి వేడుకలను అధ్యాపకులు, విద్యార్థులు సంబురంగా జరుపుకున్నారు. కళాశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు, భోగి మంటలు, పతంగులను ఎగురవేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ మన పండుగలు మన దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయన్నారు. చదువులో ఉన్న విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి ప్రశాంతతకు, సృజనాత్మక శక్తిని వెలికితీయుటకు దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో యూనిట్ ప్రోగ్రాం అధికారి ఎం.డీ సర్దార్, అధ్యాపకులు అరుణశ్రీ, రమాదేవి, హరికృష్ణ, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుమల, జోష్ణదేవి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట: ఎఫ్‌ఎంసీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వసంతపూర్ గ్రామంలో మహిళలకు ముత్యాలముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. గ్రామ ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను ఎఫ్‌ఎంసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ శ్రీకాంత్ అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర అనూష ప్రేమ్‌సాగర్, ఉపసర్పంచ్ మోకిడే మహేందర్, మాజీ ఎంపీటీసీ కోసరి గోపాల్, ఎఫ్‌ఎంసీ మార్కెటింగ్ కంపెనీ ప్రతినిధులు సేల్స్ ఆఫీసర్ అనిల్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట: వసంతపూర్‌లో..

పవర్‌గ్రిడ్‌లో పోలీసుల మాక్‌డ్రిల్



మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న పోలీసులు, సిబ్బంది

దామెర: ఒగ్లాపూర్‌లో సమీపంలోని పవర్‌గ్రిడ్‌లో ఉగ్రవాదులు చొరబడితే ఎలా ఎదుర్కోవాలో అనే అంశంపై శుక్రవారం 'ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక బృందం'(ఆక్టోపస్) మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆధునిక ఆయుధాలు వినియోగిస్తూ దాడిని ఎలా తిప్పికొట్టాలి, బాంబులు నిర్వీర్యం, బందీలను రక్షించడం వంటి అంశాలను కళ్లకు కట్టినట్లు చూపించారు. రబ్బరు బుల్లెట్లతో కాల్పుల జరిపి ఉగ్రవాదులను హతం చేసినట్లు సాధన చేశారు. ఈకార్యక్రమంలో పోలీసులు, ఆక్టోపస్, బాంబ్ డిస్పోజల్ టీం, డాగ్‌స్క్వాడ్, ఫైర్, 108 సిబ్బంది, ఇలా వివిధ విభాగాలకు చెందిన 100 మంది వరకు ఈ డ్రిల్‌లో పాల్గొన్నారు.

విద్రోహశక్తుల దాడులను తిప్పికొట్టాలి– ఏసీపీ శివరామయ్య

సంఘ విద్రోహ శక్తులు దాడులకు పాల్పడితే సమయస్ఫూర్తి ప్రదర్శించి దాడులను తిప్పికొట్టాని పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య సూచించారు. మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలోని పవర్‌గ్రిడ్‌లో పోలీసులు మాక్‌డ్రిల్ నిర్వహించిన సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. సంఘ విద్రోహశక్తులకు ఎవరు సహకరించకూడదని అన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు. ఆయన వెంట పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై అనిల్‌కుమార్, ఆక్టోపస్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



పోటీలను ప్రారంభిస్తున్న రవీందర్‌గౌడ్, రమేష్

ఆత్మకూరు: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈపోటీలను రవీందర్‌గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, నాయకులు పర్వతగిరి రాజుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుల్లో క్రీడానైపుణ్యాలను వెలికితీయడానికి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, నాయకులు పర్వతగిరి రాజు, చిమ్మని దేవరాజు, బయ్య తిరుపతి, రేవూరి జయపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి,పరికిరాల వాసు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే అభివృద్ధి



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీరాం



భక్తులకు వాటర్ బాటిళ్లు అందిస్తున్న జగదీశ్వర్

భీమదేవరపల్లి: తాము అధికారంలోకి రాగానే కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని బీజేపీ నాయకుడు, హాస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరాం చక్రవర్తి మాట్లాడుతూ బీజేపీ మతతత్వ పార్టీ అంటూ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రస్వామి ఆలయానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం బాధకరమన్నారు. ఇందులో బీజేపీ నాయకులు జనగామ వేణుగోపాల్‌రావు, పైడిపల్లి పృథ్వీరాజు, మాచర్ల కుమారస్వామి, ఊసకోయిల కిషన్, పిల్లి రవీందర్, శంకర్ తదితరులున్నారు.

ఉచితంగా వాటర్‌బాటిళ్ల పంపిణీ

వీరభద్రస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఉచితంగా వాటర్ బాటిళ్లను పంపిణీ చేయనున్నట్లు జయశంకర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ కందుకూరి జగదీశ్వర్ అన్నారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు ఉచితంగా వాటర్ బాటిల్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఈ నెల 14, 15, 16 తేదిలలో రెండు లక్షల వాటర్ బాటిల్లను అందిస్తామన్నారు. ఇందులో ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, విజయపాల్ రెడ్డి, అనిల్, వీరాచారి, ప్రవీణ్ తదితరులున్నారు.

ఆరోగ్యంతోనే సమాజం పురోగమిస్తుంది



హెల్త్‌కిట్స్ అందజేస్తున్న నిహారిక

ధర్మసాగర్: బాలికల విద్య, ఆరోగ్య వికాసాలతోనే సమాజం పురోగమిస్తుందని ప్రముఖ సామాజిక కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత తొటం నిహారిక అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అసనాల శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన బాలికల సంరక్షణ, కెరీర్ గైడెన్స్ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రుతుస్రావం అనేది జీవసంబంధ సహజ ప్రక్రియ అని, మానవ పునరుత్పత్తికి కీలకమని తెలిపారు. దీనిపై గల సామాజిక ఆంక్షలు, అపోహలు, మూఢనమ్మకాలు తొలగించుకోవాలని కోరారు. అంతేగాక రుతుస్రావ ఆరోగ్య సంరక్షణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రుతుస్రావ సమయంలో సరైన పరిశుభ్రతను పాటించకపోవడం వల్ల బాలికలు కనీసం 40 రోజులు దాక అభ్యసనంలో వెనుకబడి పోతున్నారని తెలిపారు. ఈసందర్భంగా 50 వేల విలువ చేసే హెల్త్ కిట్స్, న్యాప్కిన్స్ విద్యార్థినులకు అందజేశారు. ప్రిన్సిపాల్ అసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల బాలికల విద్యావికాసానికి కృషి చేస్తున్న నిహారికకు అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ జ్యోతి, నిర్మల, పర్వీన్, అధ్యాపకులు కనుకయ్య, కరుణాకర్‌రెడ్డి, అశోక్ కుమార్, బాబురావు, రాములు, వెంకట్, సదానందం, గణేష్, హరిప్రసాద్, అశోక్ అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: జయశంకర్ భూపాలపల్లి జెన్కో చీఫ్ ఇంజనీర్ ముత్యాల సిద్ధయ్య కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య సన్మానించారు. ఇందులో పలువురు ఉన్నారు.

రేపు ఉచిత వైద్య క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

నయింనగర్: గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, బాప్టిస్ట్ మిషన్ హాస్పిటల్ హనుమకొండ సౌజన్యంతో ఈనెల 15న హనుమకొండ బాప్టిస్ట్ మిషన్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించనున్నట్లు డాక్టర్ నెల్సన్, డాక్టర్ టి.క్రిస్టఫర్ రూబెన్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ సుంకుపల్లి చిన్నబాబు పర్యవేక్షణలో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉచిత వైద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, గుండె జబ్బులు, మానసిక వ్యాధి, షుగర్, జనరల్ చెకప్ పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. అనంతరం అవసరమైన వారికి మమ్మోగ్రఫీ, చెస్ట్ ఎక్స్‌రే, పాప్ స్మియర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తారని వారు ఈసందర్భంగా వివరించారు.

స్వయం ఉపాధికి చేయూత

న్యూశాయంపేట: నిరుపేదలకు స్వయంఉపాధి కోసం తోపుడు బండ్లు అందించి చేయూతనివ్వడం అభినందనీయమని రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాయిద్ మసూద్ అన్నారు. రహబర్ ఫౌండేషన్, షఫా బైతుల్ మాల్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌బీనగర్ ఈద్గా ఆవరణలో సుమారు వందమందికి తోపుడు బండ్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహ్మద్ ఫుర్ఖాన్ మాట్లాడుతూ సంస్థ ద్వారా అందించిన సహాయాన్ని అందిపుచ్చుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముఫ్తీ మినాజ్ అహ్మద్, షాహిద్ అహ్మద్, ఖాజా ఫరీరుద్దీన్, మునవర్ హుస్సేన్ ఉన్నారు.

విద్యార్థినికి లాప్‌ట్యాప్ అందజేత



పరకాల: జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల డిప్లొమా 2022 ఈసెట్ ఎంట్రన్స్ పరీక్షలో 44వ ర్యాంక్ సాధించిన పేద విద్యార్థిని వ్యాంసాని సింధుకు పరకాల పట్టణానికి చెందిన లలితా నర్సింగ్ హోం యాజమానులు, ప్రముఖ వైద్యదంపతులు డాక్టర్ లలితాదేవి, డాక్టర్ పోతాని రాజేశ్వర ప్రసాద్ ఉచితంగా లాప్‌ట్యాప్ అందజేశారు. సింధు తండ్రి వ్యాంసాని రాజు దంపతులు కిరాణం దుకాణం నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వారి కూతురు ఉత్తమ ర్యాంక్ రావడాన్ని అభినందిస్తూ లాప్‌ట్యాప్ అందజేసినట్లు తెలిపారు. సింధు చదువులో మరింత రాణించి తల్లిదండ్రుల ఆశయసాధన కోసం కృషిచేయాలని వైద్యదంపతులు ఆకాంక్షించారు.